## ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## జాతీయ వార్తలు

**తేది: 20.04.2025** **సమయం:19.05 గంటలు**

## ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సౌదీ అరేబియాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం ఎల్లుండి బయలుదేరుతారు
2. మనదేశంలో నాలుగు రోజుల అధికార పర్యటన నిమిత్తం అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వన్స్ రేపు ఉదయం న్యూ ఢిల్లీ చేరుకుంటారు.
3. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్న యువ ఉద్యోగులు నిజాయితీ జవాబుదారీతనం సేవాభావం విషయాల్లో అత్యున్నత ప్రమాణాలు పాటించాలని సిబ్బంది వ్యవహారాలు పింఛన్ల శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ పిలుపునిచ్చారు.
4. వక్ఫ్ సవరణ చట్టం వల్ల కలిగే లాభాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా వక్ఫ్ సుదార్ జన్ జాగరణ్ అభియాన్ పేరిట ప్రచార కార్యక్రమం చేపట్టింది.
5. IPL T20 Cricketలో ఇంకోద్దిసేపట్లో ముంబై లో జరిగే మ్యాచ్ లో ముంబై ఇండియాన్స్ చెన్నై సూపర్ కింగ్స్ తో తలపడుతుంది.

..............................

**EVE. PM-SAUDI VISIT:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సౌదీ అరేబియాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం ఎల్లుండి బయలుదేరుతారు తన పర్యటనలో మొదటగా ఆయన సౌదీ అరేబియాలో వాణిజ్య కేంద్రమైన జెడ్డా నగరానికి చేరుకుంటారు గత నాలుగు దశాబ్దాల కాలంలో భారత నాయకుడు జెడ్డా సందర్శించడం ఇదే మొదటిసారి భారత సౌదీ అరేబియా దేశాల మధ్య సంబంధాలు చిన్న స్థాయిలో ప్రారంభమై సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంగా ఆవిర్భవించాయని ఆర్థిక రక్షణ

సాంస్కృతికకోణాలతో ఈ సంబంధాలు బహుళ పక్షంగా విలసిల్లుతున్నాయని ఆకాశవాణి విలేకరి తెలియజేస్తున్నారు అనేక శతాబ్దాల నుంచి ఉన్న సంబంధాలతో ఆర్థిక భాగస్వామ్యం మరింత మెరుగైందని ఇటీవల దశాబ్దాల్లో ఉన్నత స్థాయి చర్చలు సమావేశాలు వ్యూహాత్మక ఒప్పందాల కారణంగా ఈ సంబంధాలు మరింత పటిష్టమయ్యాయని తెలుస్తోంది మన దేశానికి సౌదీ అరేబియా ఐదవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి కాగా సౌదీ అరేబియా కి మన దేశం రెండవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి 2023 24 ఆర్థిక సంవత్సరంలో ద్వైపక్షిక వాణిజ్యం అత్యధిక స్థాయిలో నమోదయింది సౌదీ అరేబియా నుంచి మన దేశం 31.42 బిలియన్ అమెరికా డాలర్ల మేరకు దిగుమతులు చేసుకొని 11.5 6 బిలియన్ డాలర్ల మేరకు ఎగుమతులు జరిపింది మన దేశం నుంచి ఇంజనీరింగ్ వస్తువులు బియ్యం పెట్రోలియం ఉత్పత్తులు రసాయనాలు జౌళి ఆహార ఉత్పత్తులు మొదలైన వాటిని ఎగుమతి చేస్తాము రెండు దేశాల మధ్య పెట్టుబడి కూడా గణనీయంగా పెరగడంతో సౌదీ అరేబియా మనదేశంలో 10 బిలియన్ డాలర్ల మేరకు పెట్టుబడున.. భారత మిడిల్ ఈస్ట్ యూరప్ ఆర్థిక కారిడార్ బహుళార్థ కనెక్టివిటీ ప్రాజెక్టులో సౌదీ అరేబియా కీలక భాగస్వామి. సౌదీ అరబీలో భారత రాయబారి డాక్టర్ సుహేల్ అజాజ్ ఖాన్ ప్రధానమంత్రి పర్యటన గురించి ఆకాశవాణికి వివరిస్తూ.... రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్య సమితి సమావేశం జరగడంతో పాటు వ్యవసాయం పరిశ్రమలు ఐటి ఇంధన రంగాల్లో సహకారానికి సంయుక్త కార్యక్రమాలు చేపట్టనున్నారు గల్ఫ్ సహకార సమితితో కలిసి స్వేచ్ఛ ఒప్పందం గురించి కూడా రెండు దేశాలు చర్చిస్తాయి.

Nsd

**REV. DAY VANCE - INDIA VISIT**: మనదేశంలో నాలుగు రోజుల అధికార పర్యటన నిమిత్తం అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వన్స్ రేపు ఉదయం న్యూ ఢిల్లీ చేరుకుంటారు అమెరికా ఉపాధ్యక్షుడి సతీమణి ఉష వెన్స్ వారి పిల్లలు అమెరికా ప్రభుత్వంలో ఉన్నతాధికారులు ఆయన వెంట ఉంటారు. అమెరికా ఉపాధ్యక్షుడు భారత దర్శించడం ఇదే మొదటిసారి రేపు సాయంత్రం ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలుసుకుంటారు ఢిల్లీలో ఇతర కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం ఆయన జైపూర్ ఆగ్రా సందర్శించి వాషింగ్టన్ తిరిగి వెళతారు. అమెరికా ఉపాధ్యక్షుడి పర్యటన రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో ప్రగతిని సమీక్షించేందుకు భారత అమెరికా సంయుక్త ప్రకటన ఫలితాలను సమీక్షించేందుకు తోడ్పడుతుందని ఆకాశవాణి విలేకరి తెలియజేస్తున్నారు.

Nsd

**JITENDRA-CIVIL SERVANTS:** ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్న యువ ఉద్యోగులు నిజాయితీ జవాబుదారీతనం సేవాభావం విషయాల్లో అత్యున్నత ప్రమాణాలు పాటించాలని సిబ్బంది వ్యవహారాలు పింఛన్ల శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ పిలుపునిచ్చారు 2023 బ్యాచ్ ఐఏఎస్ ఆఫీసర్ ట్రైనీలతో మాట్లాడుతూ ఆయన మనదేశంలో పరిపాలన వ్యవస్థలో వచ్చిన పరివర్తన 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యం గురించి మాట్లాడారు ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ చరిత్రలోనే అత్యధికంగా మహిళ ప్రాతినిధ్యం ఈ ఏడాది ఉందని 74 మంది మహిళ అధికారులు అంటే మొత్తం 180 మంది అధికారులలో 41 శాతం మంది అధికారులు మహిళలేనని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు ఈ రికార్డ్ ప్రాతినిధ్యం ప్రధానమంత్రి సమ్మిళిత ప్రగతిశీల పాలన కిస్తున్న మద్దతుకి ప్రతిబింబమని ఆయన చెప్పారు. 46 కేంద్ర మంత్రిత్వ శాఖలతో పనిచేసి ఐఏఎస్ ఆఫీసర్ ట్రైనీలు 8 వారాలపాటు అసిస్టెంట్ సెక్రటరీ స్థాయి శిక్షణ కార్యక్రమానికి హాజరవుతున్నారు. ఈ బ్యాచ్ ఐఏఎస్ అధికారులు అతిపిన్న వయస్కులు పైవిధ్యంతో కూడుకున్న నేపథ్యం కలవారు మాత్రమే కాదని నూతన భారత్ ఆశయాలకు వారు ప్రతినిధులుగా నిలిచారని జితేంద్ర సింగ్ అన్నారు.

Nsd

**FPIs:** గతవారం మనదేశంలోని ఈక్విటీ మార్కెట్లలో విదేశీ పెట్టుబడిదారులు దాదాపు 8500 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టారు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ఈ పెట్టుబడులు పెట్టడం వారి పెరిగిన విశ్వాసాన్ని పటిష్టమైన దేశీ అర్ధ వ్యవస్థను అమెరికా డాలర్ బలహీనపడడం భౌగోళిక ఆర్ధిక అంతరాయాలు మొదలైన కారణంగా జరిగిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలియజేసింది. ఏప్రిల్ 18వ తేదీతో ,ముగిసిన వరంలో విదేశీ సంస్థ గత పెట్టుబడిదారులు ఈక్విటీలలో 8472 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టారు.

Nsd

**REV. BJP- WAQF CAMPAIGN:** వక్ఫ్ సవరణ చట్టం వల్ల కలిగే లాభాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా వక్ఫ్ సుదార్ జన్ జాగరణ్ అభియాన్ పేరిట ప్రచార కార్యక్రమం చేపట్టింది. ఈ ప్రచార కార్యక్రమం వచ్చే నెల 5వ తేదీ వరకు జరుగుతుంది. ఈ ప్రచారం కింద బిజెపి నాయకులు, కార్యకర్తలు ముస్లిం వర్గాల సముదాయాలను సందర్శించి చట్ట సవరణ గురించి వారికి అవగాహన కల్పిస్తారు.

ఈనెల 10వ తేదీన న్యూఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పార్టీ కార్యవర్గ సభ్యులు ఇతరుల కు ఈ ప్రచార కార్యక్రమంలో గురించి తెలియజేశారు ప్రతిపక్షాలు సవరించిన చట్టంలో నిబంధనల గురించి ముస్లింలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆయన ఆరోపించారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ద్వారా సంక్షేమ కార్యక్రమాలను పారదర్శకమైన సమర్థవంతమైన పద్ధతిలో నిర్వహించేందుకు కట్టుబడి ఉందని ఆయన చెప్పారు

Nsd

**BANDI:** వక్ఫ్ పేరుతో హక్కు పత్రాలు లేకుండా భూములను ఆక్రమించే చరిత్ర AIMIM పార్టీదని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఈ రోజు పెద్దపల్లిలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.... వక్ఫ్ బోర్డు కొన్ని లక్షల ఎకరాల భూమిని కలిగి దాని ద్వారా కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతన్నప్పటికీ ఒక్క ముస్లిం కుటుంబానికి న్యాయం జరగటం లేదని అన్నారు. రాముడు ఉన్నాడా అని నిదర్శనం చూపమనే వారు వక్ఫ్ బోర్డు గురించి ఎందుకు నిదర్శనాలు చూపటం లేదని ఆయన ప్రశ్నించారు.

**KISHAN REDDY**

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి తెలంగాణ, బిజెపి అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి ఈ రోజు ఖైరతాబాద్ లోని ఆనంద్ నగర్ వద్ద ఇన్ స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రెటరీస్ ఆఫ్ ఇండియా ICSI హైదరాబాద్ ఛాప్టర్ నూతన భవనాల నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ముఖ్య సందర్భం ఒక్క హైదరాబాద్ ఛాప్టర్ కు మాత్రమే పరిమితం కాదని దేశవ్యాప్తంగా ఉన్న కార్పోరేట్ గవర్నెన్స్ కు సెలకొని ఉన్న వాతావరణానికి సంబంధించిందని అన్నారు. భారత్ లోని కార్పోరేట్ రంగం రూపకల్పనలో కంపెనీ సెక్రటరీలు ప్రముఖ పాత్ర వహిస్తున్నారని ఆయన అభినందించారు. కంపెనీలు విలువలను పాటించడం న్యాయ సూత్రాలను అనుసరించడం, పారదర్శకంగా వ్యవహరించేటట్లు చూడడంలో కంపెనీ సెక్రెటరీలు వెన్నెముక వంటి వారని పేర్కొన్నారు. . .

**........Sound byte.......**

**REV EVE IPL**

IPL T20 Cricketలో ఇంకొద్దిసేపట్లో ముంబై లో జరిగే మ్యాచ్ లో ముంబై ఇండియాన్స్ చెన్నై సూపర్ కింగ్స్ తో తలపడుతుంది. ముంబై లోని వాంఖేడే స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది. ప్రస్తుతం చెన్నై జట్టు పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ముంబై జట్టు ఏడవ స్థానంలో ఉండగా, గుజరాత్ మొదటి స్థానంలో ఢిల్లీ రెండో స్థానంలో ఉన్నాయి.

Nsd

**REV EVE IPL**

In IPL T20 Cricket, Royal Challengers Bengaluru were at _____ for _____ in _____ overs against Punjab Kings chasing the **target of 158 runs**, when reports last came in. Earlier, put to bat, Punjab Kings scored 157 runs for 6 in stipulated 20 over at Maharaja Yadavindra Singh International Stadium in Chandigarh. Punjab Kings are at third spot with 10 points while RCB are holding fifth spot on points table with eight points.

In another match, Mumbai Indians will face Chennai Super Kings this evening. The match will start at 7:30 PM in Wankhede Stadium, Mumbai. Chennai Super Kings are at the bottom of the table while Mumbai Indians are at seventh position in the table.

As of now, Gujarat Titans are at top and Delhi Capitals are at second spot in the points table.

**KGS::RZ** **EP-II**

**20.04.2025**

**EVE. PM-SAUDI VISIT**

Prime Minister Narendra Modi is scheduled to arrive in Jeddah this week, marking the first visit by an Indian leader to Saudi Arabia's commercial hub in over four decades. The high-profile visit underscores the remarkable transformation of India-Saudi relations from modest beginnings to a comprehensive strategic partnership spanning economic, defense, and cultural dimensions.India and Saudi Arabia enjoy a robust and multifaceted economic partnership, underpinned by centuries-old ties and reinforced in recent decades through high-level exchanges and strategic agreements. ***Saudi Arabia stands as India's fifth largest trade partner, while India ranks as Saudi Arabia's second largest trade partner. During the financial year 2023-24, bilateral trade flourished with India's***

***<u>imports from Saudi Arabia reaching US $31.42 billion and exports to Saudi Arabia valued at US $11.56 billion. Major exports from India include engineering goods, rice, petroleum products, chemicals, textiles, food products, and ceramic tiles.   Indian Ambassador to The kingdom of Saudi  Arabia Dr Suhel Ajaz Khan talks to Akashvani news on this.</u>*** **S/B - INDIAN AMBASSADOR**

**KGS EP-I**
**20.04.2025**
**JITENDRA-CIVIL SERVANTS**

Union Minister of Personnel, Public Grievances, and Pensions, Dr. Jitendra Singh, today urged young civil servants to uphold the highest standards of integrity, accountability, and service. Interacting with the 2023 batch of IAS Officer Trainees, Dr. Singh highlighted India's administrative transformation and the Vision for Viksit Bharat@2047. He hailed the largest-ever representation of women in the history of the Indian Administrative Service, with 74 women officers comprising 41 percent of the current batch of 180 officers. Dr. Singh said that this record representation is a testament to Prime Minister's unwavering support for inclusive and progressive governance.

The interaction was part of the ongoing Assistant Secretary Programme, under which the IAS Officer Trainees are attached to 46 Central Ministries for a period of eight weeks. Dr. Singh remarked that this batch of IAS officers is not only the youngest and most diverse, but also the most representative of New India's aspirations.

**<><>PALLAVI/1750 HRS**

**REV. BJP- WAQF CAMPAIGN**

The Bharatiya Janata Party **today launched** a nationwide campaign- 'Waqf Sudhar Janjagaran Abhyan' to spread awareness about the benefits of the Waqf (Amendment) Act. The campaign will continue till 5th of next month. Under the campaign, BJP leaders and workers will visit to Muslim communities and make them aware about the amended act.

BJP President JP Nadda had announced about this campaign in a workshop attended by party office-bearers and others from across the country at its headquarters in New Delhi on 10th of this month. Mr. Nadda

had also accused the opposition parties of misleading Muslims over the provisions of the amended law as part of its vote-bank politics. He asserted that the Prime Minister Narendra Modi-led government is determined to make welfare programmes of the Waqf with transparent and efficient management of its properties.

**REV. DAY VANCE - INDIA VISIT**

Vice President of the United States of America J D Vance will arrive in New Delhi tomorrow morning on a four day official visit to India. He will be accompanied by Second Lady of the US, Usha Vance, their children and senior members of the U.S. Administration. This will be Vice President Vance’s first visit to India. He will meet Prime Minister Narendra Modi tomorrow evening. The Vice President and his delegation will have other engagements in Delhi and are also scheduled to visit Jaipur and Agra before departing for Washington D.C.

**FPI** Foreign investors have infused nearly 8,500 crore rupees in the country's equity markets last week, after a period of significant outflows earlier in the month. This strong comeback in Foreign Institutional Investors inflows was supported by a rebound in investor confidence, a strong domestic economy, weakening of the US dollar, and relative insulation from global trade disruptions. According to the depositories data, during the holiday-truncated week ended on 18th April, Foreign Portfolio Investors, or FPIs, made a net investment of 8,472 crore rupees in equities, including withdrawal of 2,352 crore rupees on 15th April, followed by an inflow of 10,824 crore rupees over the next two sessions.